సోలక్‌పల్లిలో కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని సోలక్‌పల్లి గ్రామంలో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధి హామీ పథకం పనులు చేపడుతున్న కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం ఎంపీపీ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, గంగు రమేష్, గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, జిన్నారం మండల కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు మాదారం కలాలి రాజు, నరేందర్ గౌడ్, గంగరాజు, కోరబోయిన నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎన్నికల సిబ్బంది



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పాల్గొనే సిబ్బంది.. పోస్టల్ బ్యాలెట్ ద్వారా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి ఆర్డీఓ రాజు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలైజేషన్ సెంటర్‌లో 187, అడిషనల్ ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎన్నికల విధులో పాల్గొంటున్న 30మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు ను వేశారన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న మొత్తం 1730 ఓటర్‌లు 8 తారీఖు లోపు ఓటును వినియోగించుకోబోతున్నారు. స్థానిక రెవెన్యూ డివిజన్ అధికారి రాజు పోస్టల్ బ్యాలట్ ద్వారా శనివారం ఓటును వినియోగించుకున్నట్టు చెప్పారు.



నీట్ పరీక్షకు ఎస్వీ జూనియర్ కాలేజ్ సిద్ధం

నవతెలంగాణ-సంగారెడ్డి

నేడు నిర్వహించే నీట్ పరీక్షకు సంబంధించి ఎస్వీ జూనియర్ కాలేజ్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 672 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతారని వారికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామన్నారు.



ఘనంగా ప్రతాప్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

దివంగత నేత మాజీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సేవలు ఆదర్శణీయమని మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి అన్నారు. ప్రతాప్ రెడ్డి తనయుడు కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 22వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివంగత నేత ప్రతాప్‌రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.కుటుంబ సభ్యులు, ప్రతాప్‌రెడ్డి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బీరప్ప బస్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కౌన్సిల్లర్లు బాచుపల్లి జైపాల్ రెడ్డి, వేణుపాల్ రెడ్డి మన్నే సతీష్, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ రత్నం,కార్యకర్తలు శారదమ్మా ,అఖిల్ ,శబాజ్ ,యాదయ్య, విష్ణు, శేఖర్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు .

పోచమ్మబస్తిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెల్పించాలని కోరుతూ కాంగ్రెస్ యువనేత ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని శిరూర్ గ్రామ శివారులో గల మంజీరా బ్యాక్ వాటర్‌లో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. ఎస్ఐ వెంకటొరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు 25 నుంచి 30 ఏండ్ల మధ్యలో ఉంటాడని.. వైట్ కాలర్ షర్టు దాని కాలర్ పైన ప్లానర్ ఎస్ఎల్‌జివిల్ సైజ్ ఉందన్నారు. గ్రీన్ కలర్ డ్రాయర్ పై అపెక్స్ ట్రంకస్ ఉందన్నారు. తల పైన బ్లాక్ అండ్ వైట్ వెంట్రుకలు ఉన్నాయని.. నడుముకి మొలతాడు లేదన్నారు. అతని జేబులో గ్లూకోనట్ విటమిన్ బి కాంప్లెక్స్ టాబ్లెట్స్ తెలంగాణ ప్రభుత్వం సప్లై చేసే టాబ్లెట్స్ ఉన్నాయన్నారు. ఎక్కడైనా మిస్సింగ్ కేసు నమోదైనా, ఎవరైనా గుర్తుపట్టినా 8712656770, 8712656732 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణ పరిధిలో గల 19వ వార్డులో.. వార్డ్ ఇన్‌ఛార్జి బరాడి శివ ఆధ్వర్యంలో వెంకట్రామిరెడ్డి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా శివ మాట్లాడుతూ.. బీఆం ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రా మిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. వెంకట్రామిరెడ్డి గెలిస్తే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తూ, ఉద్యోగ కల్పనకు హామీ ఇచ్చారన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, సందీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మునిపల్లిలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం



నవతెలంగాణ-మునిపల్లి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలిపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలనే ఉద్దేశంతో నేడు (ఆదివారం) మండల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు మండల అధ్యక్షుడు సతీష్ కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన మునిపల్లిలోని ఎస్ఆ ర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఈ సమావేశం ఉంటుందని.. ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కా ర్ హాజరవుతారన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీని ఓడిద్దాం..

ఇండియా కూటమిని గెలిపిద్దాం

- మాటిస్తే తప్పని కమ్యూనిస్టులు
- దేశాన్ని కాపాడే కర్తవ్యం కోసం కాంగ్రెస్‌కు ఓటేద్దాం
- మళ్లీ బీజేపీ గెలిస్తే అందరివీ బానిస బతుకులే
- మల్లన్న సాగర్‌లో గోస పెట్టించిన వెంకట్రాంరెడ్డి రిటర్న్ గిఫ్ట్ ఇస్తం
- సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓట్లెయొద్దు
- నీలం మధు గెలుపు కోసం సీపీఐ(ఎం) ఎన్నికల సభ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

"బీజేపీని ఓడిద్దాం..! ఇండియా కూటమిని గెలిపిద్దాం..!! దేశాన్ని కాపాడు దాం..!!! ఆదమర్చి బీజేపీకి ఓటేస్తే అందరివీ బానిస బతుకులే. దేశాన్ని కాపాడే కర్తవ్యంతో కాంగ్రెస్‌కు ఓటేద్దాం. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పచ్చి అబద్దాల పుట్ట. మోడీ భక్తంతా ఢిల్లీ పీఠంపైన తప్ప దేవుడు, మతం మీద కాదు. పదేళ్ల చేసిందేమీ లేక ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి లబ్ధి పొందాని మోడీ చూస్తుండు. మెదక్ గడ్డలో బీజేపీ ఆటలు సాగవు. మల్లన్న సాగర్ పోరాటంలో అరిగోస పెట్టిన వెంకట్రాంరెడ్డికి ఓటు ద్వారా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే ఛాన్స్ వచ్చింది. బీసీ బిడ్డ నీలం మధును గెలిపించేందుకు ఐక్యంగా కదులు దాం' ఇదీ..! సీపీఎం, కాంగ్రెస్ నేతలు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన పిలుపు.

సీపీఐ(ఎం) బలపర్చిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం సీపీఎం ఉమ్మడి మెదక్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జి.జయరాజ్ అధ్యక్షతన శనివా రం స్థానిక పీఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని సీపీఎం శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సభకు రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల చుక్క రాములు, రాష్ట్ర కమిటీ సభ్యుల ం జే.మల్లికార్జున్‌తో మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు, సీపీఎం మెదక్ జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడారు. సామాజిక న్యాయం కోసం, రాజ్యా ంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, నల్ల చట్టాలు, నాలు గు లేబర్‌కోడ్‌ల రద్దు కోసం మతోన్మాద, కార్పొరేట్ అనుకూల బీజేపీని చిత్తుగా ఓడించాలని నేతలు పిలుపు నిచ్చారు. ఎర్రజెండా బిడ్డలు మాట ఇస్తే తప్పరని, సమ స్యలపై ఎంతటి తెగింపుకైనా వెనకాడరని, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడేది సీపీఎం అని మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో సీపీఐ(ఎం) కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సభ జరపడం, తామే పోటీ చేసినట్టుగా బావించి ఓట్లేస్తామని, ఇతరులతో వేయిస్తామని చెప్పడం సంతో షంగా ఉందన్నారు. మతోన్మాద బీజేపీ, అవినీతి బీఆర్ఎ స్‌లను ఓడించేందుకు ఐక్యంగా కదులుదామంటూ పిలుపు నిచ్చారు. దేశంలో మతోన్మాద బీజేపీని ఓడించడమంటే దేశాన్ని కాపాడే కర్తవ్యంగా సీపీఎం బావిస్తుందని, అందు కోసమే ఇండియా కూట మిలో భాగస్వామ్యంగా ఉన్నామని చుక్క రాములు పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ప్రతి సీపీఎం కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని భరోసా ఇచ్చా రు. హమాలీ కార్మికుడిగా జీవితం అనుభవించిన తాను ఎంపీగా గెలిస్తే పార్లమెంట్‌లో కార్మికుల గొంతుకనవుతానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు హామీ ఇచ్చారు. ఈ సభలో సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా నాయకులు బి.మల్లేశం, కె.రాజయ్య, అతిమేల మాణిక్యం, జి.సాయిలు, వాజీద్ అలీ, ప్రవీణ్, ఎం.యాదగిరి, శ్రీనివాస్, నర్సింహులు, అశోక్, సిద్దిపేట నాయకులు గోపాల స్వామి, శశిధర్, ఎల్లయ్య, మెదక్ జిల్లా నాయకులు నర్సమ్మ, బసవరాజ్, మల్లేశం, కడారి నాగరాజు పాల్గొన్నారు.

ఇండియా కూటమి గెలిస్తే పేదలకు మేలు



దేశంలో ఇండియా కూటమి గెలిస్తే పేద ప్రజలకు మేలు జరుగుద్ది. యూపీఎ ప్రభుత్వం కమ్యూనిస్టుల బలం ఉండడం వల్ల పేదల సంక్షేమానికి సంబంధించిన అనేక చట్టాలు వచ్చాయి. ఉపాధి హామీ పథకం సీపీఎం వల్లనే యూపీఎ ప్రభుత్వం తెచ్చింది. అటవీ హక్కుల చట్టం వచ్చింది. ఆ రెండు చట్టాల్ని బీజేపీ నీరుగారుస్తుంది. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాల్ని రద్దు చేసింది. లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల్ని వీధిన పడేయాలని చూసింది. నల్ల చట్టాలు తెచ్చి రైతు ల్ని వ్యవసాయానికి దూరం చేసే కుట్ర సాగింది. రైతులు, కార్మికులు తిరగబడిన ఫలితంగా అవి ఆగిపోయాయి. బీజే పీకి ఓట్లేస్తే మళ్లీ అవి అమలు చేస్తారు. అందుకే కార్మికులు, రైతులు ఆలోచించి ఇండియా కూటమికి ఓటేయాలి.

-జే.మల్లిఖార్జున్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు

పదేండ్ల పానలో మోడీ చేసిందేమిలేదు



పదేండ్ల పాలనలో మోడీ చేసిందేమి లేదు. ఇందిరాగాంధీ పాలనలోనే మెదక్ ప్రాంతంలో ప్రభుత్వ సంస్థలొచ్చాయి. లక్షలాది మందికి ఉద్యోగాలు, ఉపాధి లభిస్తుంది. కాంగ్రెస్ పెట్టిన ప్రభుత్వ రంగ సంస్థల్ని మోడీ అమ్మేస్తున్నాడు. కార్మిక చట్టాల్ని రద్దు చేశాడు. మెదక్ నుంచి ఇందిరాగాంధీ గెల్చి ప్రధాని అయ్యా రు. ఆమె పేదలకు ఇళ్లు కట్టించింది. సంక్షేమ పథకాలు పెట్టింది. మళ్లీ కాంగ్రెస్ గెలిస్తే రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఇందిరమ్మ రాజ్యం వస్తది. నీలం మధును గెలిపిస్తే మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుంది. బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటేయొద్దు. ఆ రెండు పార్టీలు దోచుకోవడం, దాచుకోవడం తప్ప ప్రజలకేమీ చేయలేదు.

- నిర్మల జగ్గారెడ్డి, టీఎస్ఐఐసీ చైర్మెన్

ఇండియా కూటమిని గెలిపించాలి



ఇండియా కూటమిని గెలిపించాల్సిన అవసరముంది. బీజేపీ పదేళ్ల పాలనలో పేదల కష్టాలు తీరలేదు. కార్పొరేట్ల ఆస్తులు మాత్రం 700 శాతం పెరిగాయి. మోడీ చెప్పేవన్నీ అబద్దాలు. ప్రపంచ దేశాల్లో భారత్ అనేక సచికలో వెనకబడింది. మతం పేరిట ప్రజల్లో చీలిక తెస్తుంది. ప్రజలు ఆలోచించి ఓట్లే యాలి. మళ్లీ బీజేపీ గెలిస్తే అందరివీ బానిస బతుకులవుతాయి. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రజాస్వామ్యం రద్దు చేస్తరు. సామాజిక వర్గాలకు కనీస స్వేచ్ఛ ఉండదు. మెదక్ పార్ల మెంట్ నియోజకవర్గంలో కార్మికులు, రైతులు, కూలీలు, యువకులు, మహిళలు ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేయాలి. సీపీఎం శ్రేణులంతా ఇండియా కూటమి గెలుపు కోసం పని చేస్తుంది.

- జయరాజ్, సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి

బీజేపీని ఓడించాలి



బీజేపీని ఓడించాలి. ఇండియా కూటమిని గెలిపించాలి. లేదంటే దేశం ఇట్ల ఉండదు. మతం పేరిట దేశాన్ని నాశనం చేయాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కుట్ర చేస్తున్నాయి. లౌకిక శక్తులు ఐక్యం కావాలి. రాజ్యాంగం, రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనార్టీలంతా ఇండియా కూటమికి ఓట్లే యాలి. మతం, దేవుడి పేరిట బీజేపీ మాయలో పడొద్దు. మతం, దేవుడు అనేవి వ్యక్తిగతం. రాజకీయాలతో ముడిపెట్టి బీజేపీ లబ్దిపొందాలనుకుంటుంది. దాటి ఆటలు సాగవు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఓటర్లు చైతన్యవంతులు. ముఖ్యంగా కార్మికులు, రైతులు నల్ల చట్టాలు, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడి ఆపింద్రు. బీజేపీ గెలిస్తే అవి మళ్లీ అమలు చేస్తారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలిపించాల్సిన అవసరముంది.

- ఎ.మల్లేశం, సీపీఐ(ఎం) మెదక్ జిల్లా కార్యదర్శి

కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఎం సంపూర్ణ మద్దతు



కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం సీపీఎం సంపూర్ణంగా మద్దతు ఇస్తుంది. సిద్దిపేట జిల్లాలోని 18 మండలాల్లో ఊరూరా సీపీఎం శ్రేణులు కాంగ్రెస్‌కు ఓట్లేసేందుకు సిద్ధమ య్యా రు. బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ఓడించడం ద్వారానే కేంద్రంలో మోడీని గద్దె దించగలం. మల్లన్నసాగర్ నిర్వాసితుల పోరాటంలో సీపీఎం నాయకుల్ని జైల్లో పెట్టిన అప్పటి కలెక్టర్ వెంకట్రాంరెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అయనకు ప్రజలు ఓటు ద్వారా రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే ందుకు సిద్దిపేట ప్రాంత ప్రజలు సిద్దంగా ఉన్నారు. బీజే పీ అభ్యర్థి రఘునందన్ కూడా హామీల పేరిట ప్రజల్ని మోసం చేస్తాడు. బీజేపీ మతోన్మాదం దేశాన్ని ఎంతో ప్రమాదకరమైంది. లౌకిక, ప్రజాస్వామ్య వాదులంతా ఇండియా కూటమికి ఓటేయాలి.

-మల్లారెడ్డి, సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి

బీఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ



బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది. తాను సుదీర్ఘ కాలం ఆ పార్టీలో కొనసాగినందుకు సిగ్గుపడుతున్న. ఆశాలు, అంగన్వా డీలు పోరాటాలు చేస్తే కనీసం వినతి పత్రాలిచ్చేందుకు కూడా అప్పటి ప్రభుత్వం ఇష్టపడలేదు. ప్రజాస్వామ్యంగా అవినీతి, అక్రమాలు సాగాయి. మళ్లీ బీఆర్ఎస్‌కు ఓటేస్తే తప్పు చేసినట్లు అవ్వద్ది. బీజేపీ ప్రమాదం తీవ్రమైంది. రాజ్యాంగం, లౌకిక విధానాన్ని ధ్వంసం చేయాలని బీజేపీ చూస్తుంది. మతం పేరిట మెజార్టీ ప్రజల్ని తమ వైపు తిప్పుకోవాలని చేసిన పనులేమీ లేక దేవుణ్ని, మతాన్ని వాడుతున్నారు. బీజేపీ ఓడిపోవడం ఖాయమైంది. సీపీఎం శ్రేణులు మాట ఇస్తే ప్రాణం పోయినా తప్పరు. మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం మంచి పరిణామం.

- ఆర్.సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ

బాబు ఒక దోశ వెయ్..



నవతెలంగాణ-సిద్దిపేట

హైదరాబాద్ నుంచి భూంపల్లికి ఎన్నికల ప్రచారానికి వెళుతున్న సమయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు రోడ్డుపక్కన బండి దగ్గర దోశ తిన్నారు. సిద్దిపేట హౌసింగ్ బోర్డు దగ్గర గల ఓ టిఫిన్ సెంటర్ వద్ద.. ఓ సామాన్యుడిగా బాబు ఒక దోస వెయ్ అంటూ.. దోశ వేయించుకుని ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డితో కలసి తిన్నారు. కాగా అగో హరీశ్ సార్ అంటూ యువత ఫోన్‌లో ఫోటో క్లిక్ మనిపించారు.

గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలవాలని పట్టణంలో 15, 7 వ వార్డుల్లో గల నెహ్రూ నగర్ హనుమాన్ మందిరంలో పార్టీ శ్రేణులు పూజలు చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందంర్భంగా బీఆర్ఎస్ పట్టణ నాయకులు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రుబీన నజీబ్ మాట్లాడుతూ.. 10ఏండ్లలో బీఆర్ఎస్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇంటింటికి తాగునీరు, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, దళిత బంధు లాంటి అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. కాబట్టి అభివృద్ధి పాటుపడే బీఆర్ఎస్‌నే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆహిర్ పరశురాం, పట్టణ అధ్యక్షులు నగేష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ అభిషేక్ శెట్కర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ బాసిత్, కౌన్సిలర్లు పుటాల విటల్, సయ్యద్ ముజామిల్, కోప్షన్ నెంబర్ ఉబేద్, లైక్, గోపాల్, దుర్గయ్య, నర్సింలు, శ్రీకాంత్, సతీష్ అన్న, మచందర్, అంబదాస్, గుండన్న, తదితరులు పాల్గొన్నారు.

బీజపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని.. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓయూ జేఏసీ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రవికుమార్ నాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో ఎన్నో పోరాటాలు చేశామని.. విద్యార్థి త్యాగాల పునాదుల మీద నిర్మించిన తెలంగాణ కేసీఆర్ తుంగల తొక్కారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ చౌకబారు విమర్శలు చేస్తే బొంద పెడతామంటూ హెచ్చరించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. బీబీ పాటిల్ కోట్ల రూపాయల భూములను కబ్జా చేశారని.. కానీ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నీతి నిజాయితీ గల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజకుమార్, ఓంకార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ ఓటు హక్కును వినియోగించుకోవాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. శనివారం నుంచి 8వ తేదీ వరకు ఉదయం 10 నుంచి 5 గంటల వరకు జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసుకోవచ్చు అన్నారు. ఓటర్ కార్డ్, ఆధార్ కార్డు, ఏదైనా గుర్తింపు పొందిన దానితో ఓటు వేసుకోవాలన్నారు.

హజ్ యాత్ర ఎంతో పవిత్రమైంది



నవతెలంగాణ-జహీరాబాద్

మనిషి జీవితంలో హజ్ యాత్ర పవిత్రమైందని టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. మద్రాసా దారుల్ ఉలూమ్ సంగారెడ్డి హజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జహీరాబాద్‌లో హెల్త్ స్క్రీనింగ్, ఇమ్యునైజేషన్, హజ్ శిక్షణ శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 3 గంటల వరకు హజ్ శిక్షణా సమ్మేళనం, టీకా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తన్వీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లిం మైనారిటీలు ఎంతో పవిత్రంగా భావించే ఈ హజ్‌యాత్రకు వెళ్లే అవకాశం రావడం అదృష్టంగా భావించాలన్నారు. మనిషి జీవితంలో ఇదొక ప్రధాన ఘట్టమని.. ఈ ఘట్టంలో ఎవరైతే నిబ్దతతో హజ్ యాత్ర ముగించుకొని వచ్చిన అనంతరం వారి జీవితంలో ఎన్నో మార్పులు జరుగు తాయన్నారు. ఈ శిబిరంలో, ప్రభుత్వ ఫార్మసీ సహ కారంతో తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇమ్యునైజేషన్ కవరేజ్ స్క్రీనింగ్ కోసం కూడా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఈ క్యాంప్ లో జహీరాబాద్, కోహీర్ నారాయణ్ ఖేడ్ నుంచి యాత్రికులు మత పెద్దలు మహమ్మద్ గౌస్ ఆఫీస్ ముబీన్, జియో హాజీ, అత్తర్ గౌరీ తదితరులు మూ పాల్గొన్నారు.

ఈనెల 17 నుంచి మెథడస్ట్ జాతర ఉత్సవాలు



నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 17వ తేదీ నుంచి జహీరాబాద్ పట్టణంలోని అల్లిపూంలో గల మెథడిస్ట్ జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నట్టు డీఎస్ జాన్ వెస్లీ తెలిపారు. శనివారం మెథడిస్ట్ డీఎస్ జాన్ వెస్లీ, మెథడిస్ట్ స్టేట్ లీడర్ ఇమాన్యుల్, జిల్లా లే నాయకుడు జాన్ పాస్టర్స్, కమిటీ మెంబర్స్, నాయకులు జాతర వాల్‌పోస్టర్, పాంప్లెట్స్ రిలీజ్ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇది రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర అన్నారు. ఈ జాతర దిగ్విజయానికి కర్ణాటక, మహారాష్ట్ర లతోపాటు తెలంగాణలోని అనేక జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు. జాతరలో భక్తులకుఉ ఇబ్బందుల్లేకుండా సౌకర్యాలతో పాటు వివిధ రకాల క్రీడా పోటీలు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ జాతర 17న ప్రారంభమై 18, 19న సాయంత్రం ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత్ నవీన్ కుమార్, నతయానియల్ తదితరులు పాల్గొన్నారు.

శతశాతంలో చతికిలపడ్డ పాఠశాలలు



నవతెలంగాణ-జిన్నారం

శత శాతం ఫలితాలు సాధించడంలో జిన్నారం మండలంలో కొన్ని పాఠశాలలు చతికిలపడ్డాయి. గత మార్చి నెలలో నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఫలితాలు ఏప్రిల్ 30న విడుదలైన సంగతి తెలిసిందే. మండల కేంద్రమైన జిన్నారంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 100శాతం ఫలితాలు సాధించాలనే లక్ష్యాన్ని చేరుకోకుండానే చతికిలపడిపోయింది. మండల కేంద్రమైన జిన్నారంలో గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన గురుకుల బాలుర పాఠశాలలు పది పరీక్షల్లో 100శాతం ఫలితాలు సాధించడంలో విజయవంతమయ్యాయి. అలాగే శివానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెట్ల పోతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు శత శాతం ఫలితాలు సాధించడంలో వెనుకబడ్డాయి. మండల పరిధిలోని మిగతా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వావిలాల, మాదారం, కొడకంచి, మంగంపేట, బొల్లారం టి ఎం ఎస్ పాఠశాలలు 100 శాతం ఫలితాలను విజయవంతంగా సాధించాయి. మొత్తం మీద జిన్నారం మండలంలో కొన్ని పాఠశాలలు 100 శాతం ఫలితాలు విజయవంతంగా సాధించగా మరికొన్ని పాఠశాలలు లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి.

జిల్లా జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి భవాని చంద్రను సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ శనివారం మం ర్యాదపూర్వకంగా కలిసి.. పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలలో ఫ్రీజ్ అయిన డబ్బులను వెంటనే బాధితులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జడ్జి మాట్లాడు తూ.. వచ్చే జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా పోలీస్ అధికారులు చొరవ చూపి అధిక మొత్తంలో కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి ఎస్ఐ సత్యనారాయణ ఉన్నారు.

అంత్యక్రియలకు వీవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని వినాయక్ నగర్‌లో నివసించే ఒడిస్సా రాష్ట్రానికి చెందిన రాజు శుక్రవారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మున్సిపల్ కాంగ్రెస్ యువత నాయకుడు వి.ప్రవీణ్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబానికి అండగా నిలుస్తూ వీవీఆర్ ఫౌండేషన్ తరపున అంత్యక్రియల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలిచిన నాయకుడికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు సురేష్, నారాయణ, విష్ణు, అప్పన్న, కాలనీవాసులు పాల్గొన్నారు.



నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-సంగారెడ్డి

వైద్య, విద్య ప్రవేశాల కోసం నిర్వహించే నీట్ పరీక్షకు సర్వం సిద్ధం చేసినట్టు సిటీ కో-ఆర్డినేటర్ ఈ జ్యోతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారని.. అందులో 3619 మంది పరీక్షలు రాయనున్నారన్నారు. పరీక్ష నిర్వాహణ కోసం ఇప్పటికే కేంద్రాల్లో ఏర్పాటు పూర్తి చేశామన్నారు. మధ్యాహ్నం 2:00 నుండి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తారు. మధ్యాహ్నం1:30 తర్వాత అనుమతి ఉండదన్నారు. 12 మంది పరిశీలకులను నియమించామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకోవాలని.. హాల్ టికెట్, ఆధార్ కార్డ్, వెంట తెచ్చుకోవాలని అభ్యర్థులకు సూచించారు.



కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పటాన్చెరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రామచంద్రపురం పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఎన్నికల సందర్భంగా పలు అంశాలపై బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన కల్పించారు. ఏజెంట్లు, సోషల్ మీడియా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని సమావేశంలో సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుల్లు నర్సింహా రెడ్డి, జిన్నారం మండల బ్లాక్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు మునీర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపతి గూడెంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా శనివారం సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, జిన్నారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాయి కోటి రాజేష్, లక్ష్మీపతి గూడెం సార శ్రీనివాస్ నేతృత్వంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గడిచిన పదేళ్లకాలంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అప్రతిహతంగా అభివృద్ధి జరిగిందంటూ మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి వెంకట్రామిరెడ్డిని పార్లమెంటుకు పంపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాజీపల్లి గద్దె నరసింహ, టీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు నాయికోటి భీమారావు, మాజీ సర్పంచులు ఆంజనేయులు, శెట్టి శివరాజ్, యువ నేతలు వావిలాల సురేందర్ రెడ్డి, కృష్ణ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఆలయ నిర్మాణాలకు సహకరించండి

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో గల అలీనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గాలి పోచమ్మ,ఎల్లమ్మ తల్లి,కట్ట మైసమ్మ తల్లి దేవాలయాల నిర్మాణానికి సహకరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇటీవలే గ్రామస్తుల నిర్ణయంతో ఆలయ నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమాలను పూర్తి చేశారు. కాగా వాటి నిర్మాణానికి సాకారం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయ్, మాజీ సర్పంచ్ లు ప్రకాశంచారి ,శ్రీనివాస్ ,అశోక్ , బాషెట్టి గారి రాజు, మద్దూర్ పెంటేష్, మద్దూరు లక్ష్మణరావు, నారా బోయిన కుమార్, ధంన్యయ్య, మల్లేశం, బాలయ్యసాయి కార్తీక్, అర్జున్, నాగేష్, శ్రీనివాస్ సత్యనారా యణ, సత్తన్న, భాస్కర్, రాములు, సుభాష్ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.



వెంకట్రామిరెడ్డి విజయంతోనే బొల్లారం అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి విజయంతోనే బొల్లారం అభివృద్ధి సాధ్యమని జిన్నారం మాజీ ఎంపీపీ కొలను రవిందర్‌రెడ్డి అన్నారు. వెంకట్రామిరెడ్డికి మద్దతుగా పార్టీ కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజు గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రాజేందర్, భాస్కర్, బాలరాజ్, మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

- పంపిణీ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు
- అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్క్ పోలింగ్ పరిశీలన
- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచల భద్రత



నవతెలంగాణ-సంగారెడ్డి, పటాన్‌చెరు

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాల ఏర్పాటు, కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు పనులు వేగంగా పూర్తి చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలోని సంగారెడ్డి జిల్లా పరిధిలో ఉన్న ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను శనివారం పరిశీలించారు. జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించారు. పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎన్నికల సామాగ్రి, సిబ్బంది కి సంబంధించిన సంబంధించిన రవాణా ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయాలతో పాటు, భద్రతా పరమైన అంశాలను పరిశీలన జరిపారు. ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఎన్నికల నిర్వహణ సాఫీగా జరిగేలా అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మాక్ పోలింగ్ పరిశీలించిన కలెక్టర్..

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సెక్టర్ అధికారులు , సహాయక సెక్టర్ అధికారులకు అంబేద్కర్ స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన మాక్ పోల్ కార్యక్రమాన్ని కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటింగ్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాక్ పోలింగ్ నిర్వహణ వల్ల ప్రజలకు ఈవీఎంల పనితీరుపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఓటింగ్ సమయంలో సులువుగా తావు ఎంచుకున్న అభ్యర్థికి ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. శత శాతం పోలింగ్ లక్ష్యంగా చేపట్టిన అవకాహన కార్యక్ర మాల్లో భాగంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కౌంటింగ్ కేంద్రాల పరిశీలన..

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ కేంద్రాన్ని స్ట్రాంగ్ ఏర్పాటను రుద్రారం శివారులోని గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గీతం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ , మీడియా సెంటర్లను పరిశీలించారు. కౌంటింగ్ సెంటర్ , స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మీడియా సెంటర్ ద్వారా కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు మీడియా సెంటర్లో ఏర్పాటు చేయాల్సినట్లు, మీడియా సెంటర్ వద్ద జర్నలిస్టులకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కల్లెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.



భారీ మెజార్టీతో సురేష్ షెట్కర్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. ఖేడ్ పట్టణంలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన మున్సిపల్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతీ నాయకుడు, ప్రతీ కార్యకర్త గడపగడపకు వెళ్లి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, చేయబోతున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలన్నారు. 6 గ్యారంటీల గురించి వివరంగా చెప్పాలన్నారు. గత ఎమ్మెల్యే పట్టణాన్ని అసలు పట్టించుకోలేదన్నారు. ప్రజలు తనను విశ్వసించి గెలిపించారని.. కాబట్టి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్ షేట్కార్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్ స్వరూప్ షెట్కాట్, వైస్ చైర్మెన్ దారం శంకర్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఆర్సీ సందర్శించిన పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి డీఆర్‌సీ(డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్)ను హెచ్‌ఓపీ(హౌస్ ఆఫ్ పార్లమెంట్) ఎన్నికల పోలీసు అబసర్వర్ రామేశ్వర్ సింగ్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసీవింగ్ సెంటర్‌లో ఎన్నికలకు సిద్ధంగా ఉన్న ఈవీఎంలను, ఎన్నికల సిబ్బంది పోలింగ్ రూట్స్, పోలింగ్ స్టేషన్ వైస్ సెట్ చేసే విధానాన్ని పరిశీలించారు. టెక్నికల్ టీం సిబ్బంది ఈవీఎంలలో ఏవైనా సాంకేతిక లోపాలు తలెత్తినట్లైతే ఏవిధంగా నివృత్తి చేస్తారు.. ప్రత్యామ్నాయ మార్గాల గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన హెచ్‌ఓపీ ఎన్నికల పోలీసు అబసర్వర్ రామేశ్వర్ సింగ్‌కి, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంభదించి సంగారెడ్డి జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ రూట్స్, ఎన్నికల బందోబస్తు, చెక్‌పోస్టులు, పోలింగ్ లొకేషన్స్, పోలింగ్ స్టేషన్స్, తదితర అంశాల గురించి వివరించారు. పోలీసు అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్ మాట్లాడుతూ.. ఎన్నికల కోడ్ అమలు నుండే అందరం ఎలెక్షన్ కమిషన్ అధీనంలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఎన్నికల సిబ్బంది ఎవ్వరూ కూడా విధి నిర్వహయణలో అలసత్వం చూపొ ద్దన్నారు. విధి నిర్వహణలో అలసత్వం చూపినట్లైతే కఠిన చర్యలుంటాయన్నారు. ఎన్నికల ప్రశాంతతాకు భంగం కలిగించి, ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరాలు అక్రమ రవాణా జరగటానికి వీల్లేకుండా చెక్ పోస్టల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని సూచించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల పారదర్శకతపై ఎలాంటి సందేహాలున్న, ఎన్నికలను ప్రభావితం చేసే ఏ అంశమైన ప్రజల దృష్టికి వస్తే నేరుగా తన మొబైల్ నెంబర్ 9177299185కు ఫోన్ ద్వారా గాని, మెసేజ్ ద్వారాగానీ సంప్రదించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ రావ్, ఆర్డీఓ వసంత కుమారి, సంగారెడ్డి డీఎస్పీ సత్యయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌ను ఆదరించి.. రికార్డు మెజార్టీ అందించాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపాల్టీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న బీఆర్ఎస్‌ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి.. రికార్డు మెజార్టీ అందించాలని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వేదిరి టౌన్షిప్, హెచ్ఎంటి కాలనీ, పిజెఆర్ ఎంక్లేవ్, సాయి అంబిక కాలనీ, శ్రీ వాణీ నగర్, జన్మభూమి ఫేజ్ 2 తదితర కాలనీలలో శనివారం పర్యటించి, ఆయా సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పదేండ్లలో పటాన్చెరు నియోజకవర్గాన్ని రూ.9000 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. అమీన్‌పూర్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాల్టీగా అప్గ్రేడ్ చేయడంతో పాటు, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. మున్సిపల్ వ్యాప్తంగా రూ.110 కోట్లతో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ఇంటింటికి మంచినీటి అందించినట్టు చెప్పారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రతీ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరి ఆర్థిక స్వావలంబనకు సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. అమలుకు సాధ్యం కాని హామీలు అందించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో నిర్లక్ష్యం ఎందుకు చూపుతోందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓటు వేయాలని అడిగే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీల హామీల అమలుపై నిలదీయాలని కోరారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణ, చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, మహదేవ్ రెడ్డి, రాజేశ్వరి, సీనియర్ నాయకులు రాములు, రుశ్వంత్ రెడ్డి, చంద్ర శేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



కల్లుగీత కార్మిక సంఘం మద్దతు కోరిన నీలం మధు



నవతెలంగాణ-సంగారెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కల్లు గీత కార్మిక సంఘంను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, టీఎస్ఐఐసీ రాష్ట్ర చైర్మెన్ నిర్మల జయప్రకాష్ రెడ్డితో కలిసి సంగారెడ్డిలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్నగౌడ్ ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నీలం మధు, నిర్మల జగ్గారెడ్డిని ఆశన్నగౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తాను ఎంపీగా గెలిస్తే పేద ప్రజల అభివృద్ధి కోసం, బీసీల సంక్షేమం కోసం పాటుపడతానని, ఒక బీసీ బిడ్డగా నన్ను ఆశీర్వదించి నన్ను గెలిపించాలని నీలం మధు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామా గౌడ్ హరీష్ గౌడ్ కుమార్ గౌడ్ నర్సింలు గౌడ్ అనిల గౌడ్, నరేందర్‌గౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మారుమూల గ్రామాలకు విద్యా, వైద్యం కల్పించింది కాంగ్రెస్సే..

నవతెలంగాణ-మనూర్

మారుమూల గ్రామాలకు రోడ్లు, విద్యా, వైద్య సౌకర్యాలను కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖర్ రెడ్డి, నాగేష్ శెట్కార్ అన్నారు. నాగల్గిద్ద మండలంలోని వల్లూరు, గూడూర్, గోందేగావ్ తదితర గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పదేండ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమీ చేయలేదని.. తమ స్వలాభం కోసం మాత్రమే పనిచేశారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు రెండూ ఒక్కటేనని ఆరోపించారు. ఖేడ్ నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే డా పి.సంజీవ్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌లు కృషి చేస్తున్నారన్నారు. కాబట్టి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు విఠల్ రావు పాటిల్ గుండెరావు ప్రభాకర్ రెడ్డి శాంతయ్య, స్వామి, నాయకులు మాణికరావు, విజయకుమార్ పాటిల్, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.



సురేష్ షెట్కర్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి





నవతెలంగాణ-న్యాల్‌కల్

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఫిలిం డెవలప్మెంట్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి అన్నారు. చీకుర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేరికలు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో చీకుర్తి, మరియం పూర్, రత్నాపూర్ గ్రామాలకు చెందిన పలువురు గిరిధర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సురేష్ షెట్కర్ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చీకుర్తి జనార్ధన్ రెడ్డి, రామ కృష్ణారెడ్డి, నర్సారెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అజీమ్ తదితరులున్నారు. కార్యక్రమంలో తన్వీర్, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రప్ప, సిద్ధి లింగయ్య స్వామి, అజామ్ పటేల్, మును పటేల్ పాల్గొన్నారు.

ఆజం పటేల్, మును పటేల్ ఇంటికి సురేష్ షెట్కర్

చేరికల కార్యక్రమం తర్వాత మృరుజాపూర్, చాల్కి గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆజం పటేల్, మును పటేల్ ఇంటికి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ విచ్చేశారు. వారి తేనేటీని స్వీకరించారు.

రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు దీక్ష



నవతెలంగాణ-జహీరాబాద్

రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకే 'దీక్షా' కార్యక్రమాన్ని నిర్వహించినట్టు మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ అన్నారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్‌లో చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ నిరసన దీక్ష నిర్వహించారు. ఉదయం పదిగంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొన్ని ప్రసంగించారు. జాతీయ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజేష్ లిలొత్య నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని రెండేండ్ల కింద కేసిఆర్ అంటే.. తెలంగాణ ప్రజానికం అంతా ఏకమై కర్రుకల్చి వాత పెట్టారని గుర్తుచేసారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం, మోడీని సైతం అంతాఏకమై ఇంటికి పంపించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తామన్న బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటే అన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్ధతివ్వాలన్నారు. కొంత మంది 30 ఏండ్లు దళితుల పేరుతో ఉద్యమాలు నడిపి నేడు రాజ్యాంగం రద్దు చేస్తామనే బీజేపీతో అంటకాగుతున్నారని ఆరోపించారు. దళిత బాహుజనులంతా ఏకమై సత్తా ఏంటో చూపించాలన్నారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, ప్రజా సంఘాల చేసి చైర్మెన్ గజ్జల కాంతం, దేవుని సతీష్ మాదిగ, ఊట్ల వరప్రసాద్, కూసపాటి శ్రీను, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు పలువురు పాల్గొన్ని సం ష్ ం ఇ ా వ ం తెలిపారన్నారు.



డివైడర్‌ను ఢీ కొట్టి కారు బోల్తా

నలుగురికి గాయాలు

నవతెలంగాణ-జోగిపేట

శుభకార్యానికి వెళ్లి వస్తున్న కారు.. అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు గాయపడ్డారు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి జోగిపేటలోని ప్రధాన రహదారి పై జరిగింది. ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటకూర్ గ్రామానికి చెందిన గౌని వీరయ్య తన భార్య హేమలత, పిల్లలు సంవిధ, అభినవ్ కలిసి టేకామ్మల్ మండల పరిధిలోని దన్నురా గ్రామంలో శుక్రవారం జరిగిన ఓ శుభకార్యానికి వెళ్లారు. తిరిగి స్వగృహానికి బయల్దేరగా.. జోగిపేటలోని సాయిబాబా ఆలయం వద్ద కారు అదుపుతప్పి రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీ కొట్టింది. దాంతో కారులో ఉన్న నలుగురికి తీవ్ర గాయాల య్యాయి. క్షతగాత్రులను వెంటనే సంగారెడ్డి ఆసుపత్రికి తరలించారు. వీరయ్య అందోల్ మండలం కంచనపల్లి గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్



సాధారణ ఎన్నికలు 2024 నియమావళి అమలులో బాగంగా శనివారం మెదక్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తన చేతి వేలుకు వేసిన సిరా చుక్కను చూపిస్తూ ప్రజలు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లా 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, మే 13న ఓటర్లు తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు.

నీలం మధును గెలిపించుకోవాలి

బక్కన్న గారి లింగం గౌడ్

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మెదక్ పార్లమెంటునియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుని గెలిపించు కోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బక్కన్న గారి లింగం గౌడ్ కోరారు. ఇంటింటా ప్రచార కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధును గెలిపించుకున్నట్లయితే మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాతి లక్ష్మా గౌడ్, మెట్టు వెంకటి, ఎమ్ ఎస్ ఎస్ ఓ సభ్యులు గుమ్మల అజయ్, మన్నె జలంధర్, ఎండి రహీం, మద్దికుంట శీను, కోమట దేవరాజు, బక్కనగారి ఎల్ల గౌడ్, ఎండి సులేమాన్, ఎండి సద్దాం, మంగలి దేవరాజు, మన్నె రవి, మన్నే రమేష్, చాకలి బుర్రయ, ఎండి ఇస్రాఫీల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా శ్రీ కాశీ విశ్వనాథ శ్రీ ఆంజనేయ 17వ వార్షికోత్సవ

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కాసింపూర్ గ్రామంలో శనివారం హనుమాన్ మందిరంలో శ్రీ కాశీ విశ్వనాథ శ్రీ ఆంజనేయ 17వ వార్షికోత్సవంను కాశీంపూర్ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం పురష్కరించుకొని గ్రామస్తులు మహా గణపతి పూజ, అఖండ దీపారాధన, దేవతాభిషేకం, శ్రీ వెంకటేశ్వర కళ్యాణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ కాశి విశ్వనాథ శ్రీ వెంకటేశ్వర వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో వర్ధిల్లాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడి నారా గౌడ్, మాజీ సర్పంచ్ ధరావత్ రామచందర్, తాజా మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, చిన్న నారా గౌడ్, కొమురయ్య, జీడి రామస్వామి గౌడ్, కుంట కుమార్, కుంట యాదయ్య పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శనివారం పెద్దమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపూర్ గ్రామ ప్రజలకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, పాడిపంట, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి ఒక్కరిని అమ్మవారు ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నామన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోమండ్ల నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ దొర గొల్ల రాములు, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు, ఆలయ అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి



మండల పరిధి శేరిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్న చోట బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దని జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, ఎంపీపీ చిందం సబితా రవీందర్‌లు కోరారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ధగా చేసిందన్నారు. కాంగ్రెస్‌కు చెంపపెట్టు పెట్టేందుకు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకరంపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, శేరిపల్లి ఎంపీటీసీ సంతోష, గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెప్యాల మల్లేశం, బీఆర్ఎస్ గ్రామ నాయకులు బోయిని రమేష్, కందరి శ్రీనివాస్, ఇండ్ల శ్రీనివాస్, మేకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీజేపీ నాయకుల ప్రచారం

నవ తెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో బీజేపీ నాయకులు జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని మూడోసారి ఎన్నుకోవాలన్నారు. దేశం సురక్షితంగా ఉండాలంటే నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ రాజిరెడ్డి, గేరి గంటి బాబు, మేకల రమేష్, జాల భాను, గడిల ప్రవీణ్, రాంగారి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దళిత సమ్మేళనం జయప్రదం చేయాలి

బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్

నవతెలంగాణ-మెదక్



మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్‌లో ఈ నెల 5వ తేది ఆదివారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించ తలపెట్టిన మెదక్ పార్లమెంట్ స్థాయి దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొల్లార్ (కర్నాటక) ఎంపీ మునిస్వామి, పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కొప్పు భాష విచ్చేయుచున్నట్లు తెలిపారు. దళితులు దళిత మేధావులు, దళిత నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి, మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు యాదగిరి, దళిత మోర్చా నాయకులు వరప్రసాద్, సురేష్, నత్తి శివకుమార్ పాల్గొన్నారు.

రఘునందన్ రావు విజయం ఖాయం

బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి రావడం మెదక్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు వారి మెజార్టీలో విజయం సాధించడం ఖాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు శనివారం మండల పరిధిలోని బూరుపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ ప్రవేశపెట్టిన పథకాలే బిజెపిని గెలిపిస్తాయన్నారు. బిజెపి మండల గ్రామస్థాయి నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి బిజెపి పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటేయలని గడపగడపకు కార్యక్రమం నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బెండ వీణ సంతోష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రంజిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు బూత్ అధ్యక్షులు గంగారం, సురేందర్ గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నోవెల్ టెక్ కంపెనీ దినసరి కూలి అనారోగ్యంతో మృతి

- మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల డిమాండ్
- రోడ్డున పడ్డ కుటుంబానికి ఆరు లక్షల ఆర్థిక సహాయం అందజేసిన కంపెనీ యజమాన్యం



నవతెలంగాణ- వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలో నో వెల్ టెక్ కంపెనీలో దినసరి కూలిగా అదే గ్రామానికి చెందిన పెరిమండ్ల వెంకటేష్ (46) గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం రోజు వారిలాగే కంపెనీకి అనారోగ్యంతో వెళ్లి విధులు నిర్వహిస్తున్న క్రమంలో సొమ్మసిల్లి చెమటలు పట్టి పని ప్రాంతంలోనే కూర్చుండి పోయాడని కంపెనీ కాంట్రాక్టర్ ముద్రిక ప్రసాద్ పటేల్ తెలిపారు. వెంటనే అతన్ని ఇంటికి పంపడం జరిగిందన్నారు. ఇంట్లో అతని భార్య సుజాత ఉపాధి హామీ కూలికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చే లోపు తన భర్త పడుకొని ఉన్నాడని గమనించి వెంటనే తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆమె తెలిపారు. తూప్రాన్‌లో వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో అంబులెన్స్ ద్వారా హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు మృతుని భార్య సుజాత తెలిపారు. మృతుడు పెరిమాండ్ల వెంకటేష్ మృతి చెందడంతో కుటుంబం రోడ్డుపాలు అయిందని తాజా మాజీ సర్పంచ్ బారాస మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీ కృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ నాగరాజు మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ ఎమ్మార్పీఎస్ నాయకుడు యాదగిరి మాదిగ ముదిరాజ్ కులస్తులతో కలిసి కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి ఎలాంటి ఆస్తిపాస్తులు లేని మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే స్పందించిన కంపెనీ యజమాన్యం సహృదయంతో మృతుడి కుటుంబానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు నోవెల్ టెక్ కంపెనీ యజమాన్యం తెలిపారు. మాసాయిపేట ముదిరాజ్ కులస్తులు గ్రామ పెద్దలు కృతజ్ఞతాభావంతో వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు గ్రామస్తులు ఉన్నారు.



దేశం సురక్షితంగా ఉండాలంటే మోడీ ప్రధాని కావాలి

కేసీఆర్‌కు మహిళలు అంటే గౌరవం లేదు

తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై

నవతెలంగాణ-మెదక్



దేశం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండాలంటే మోడీ ప్రధాని కావాలని తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళసై పేర్కొన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని మాయా గార్డెన్స్‌లో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ మేధావుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళసై మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలంటే చాలా ఇష్టమని, అందరూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని కోరారు. గవర్నం గా పనిచేసినప్పుడు తెలంగాణ ప్రజలు ఎంతో ఆదరించారన్నారు. కానీ మాజీ సీఎం కేసీఆర్‌కు మహిళలు అంటే గౌరవం లేదన్నారు. తాను గవర్నర్‌గా ఉన్నప్పుడు సరైన గౌరవం ఇవ్వలేదన్నారు. దేశంలో సుపరిపాలన అందించాలన్నా, పేదరికం, అవినీతిని నిర్మూలించాలన్నా బలమైన ప్రధాని అవసరమన్నారు. కాంగ్రెస్‌కు ఓటేసినా, బీఆర్ఎస్ కు ఓటేసైనా ఎవరూ ప్రధాని అవుతారనే విషయం తెలియదని, కానీ బిజెపికి ఓటేస్తే మాత్రం మోడీ ప్రధానిగా ఉంటారన్నారు. మోడీ ప్రధాని కావాలంటే మెదక్ పార్లమెంట్ లో రఘునందన్ రావును ఎంపిగా గెలిపించుకోవాలని తెలిపారు. కమలం గుర్తుకు ఓటేసి మోడీని ప్రధాని చేయాలల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో మెదక్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి ముఖ్య నాయకులు, బార్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అమర్, సంగమేశ్వర్, మోహన్ రెడ్డి, పంజా విజయ్ కుమార్, సుభాష్ గౌడ్, కనకయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నాయిని ప్రసాద్, బెండే వీణ, ఎంఎల్ఎన్ రెడ్డి, మధు తదితరులు ఉన్నారు.

హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండు

- ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్
- 7న నర్సాపూర్‌లో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ హాజరుకానున్న ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



నవ తెలంగాణ-నర్సాపూర్

ఆగస్టు 15 తర్వాత సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సవాల్ చేశారు. నర్సాపూర్ పట్టణంలో ఈ నెల 7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ఏఐసిసి నాయకురాలు ప్రియాంక గాంధీ, సిఎం రేవంత్ రెడ్డిలు వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందని హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు.లక్ష మెజారిటీతో మెదక్ ఎంపీగా నీలం మధు గెలుస్తున్నాడన్నారు. మాజీ సిఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు జైలుకు వెళ్లడం ఖాయమని వారు లక్షల కోట్ల కుంభకోణాలు చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, గుర్రాల మల్లేష్ కుమ్మరి నాగేష్, కరుణాకర్ రెడ్డి హబీబ్ ఖాన్ వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లేగదూడపై చిరుతపులి దాడి

- భయాందోళనలో పలు గ్రామాల ప్రజలు
- పలుసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలంలోని భూపతిపూర్-శాలిపేట్ అటవీ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా చిరుత పులి సంచరిస్తుందని పలు గ్రామాల ప్రజలు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకునే నాథుడు లేదని ఆరోపిస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి మండలంలోని బోగడ భూపతిపూర్ శివారులోని తెల్లవారుజామున సంఘటన చోటు చేసుకొంది, భూపతిపూర్ గ్రామానికి చెందిన వంకాయల సాయిలు రోజువారి మాదిరిగా తన పొలం దగ్గర పశువుల పాకలో పశువులను కట్టేశాడు. అర్ధరాత్రి లేగ దూడపై చిరుత దాడి చేయడంతో దూడ మృతి చెందింది. సాయలు తన పొలం దగ్గరికి వెళ్లగా దూడపై చిరుత దాడి చేసినట్లు గుర్తించారు. అటవీశాఖ అధికారులు బిట్ ఆఫీసర్లకు సమాచారం అందించారు. ప్రభుత్వం అందుకోవాలని సాయిలు కోరారు. బ్రతుకు దేరువుకోసం పశవులను పోషిస్తూ జీవనం సాగిస్తున్నానని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు స్పందించి ప్రభుత్వం తరవున ఆర్థిక సాయం అందజేయాలని బాధితులు సాయిలు కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును గెలిపించుకుందాం

పిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి





నవతెలంగాణ -వెల్దుర్తి

కేంద్ర రాష్ట్రాల్లో ఉన్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పురస్కరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రాష్ట్ర పిసిసి కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి నరేందర్ రెడ్డి నరసింహారెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మల్లేష్ ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు అనంతరం బస్టాండ్ ఆవరణంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధును అత్యంత మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. గతంలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికి కనిపిస్తున్నాన్నారు. కాంగ్రెస్ శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టి అనంతరం ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రెండు లక్షల రుణమాఫీ చేపడతామన్నారు. మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దామన్నారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

నవతెలంగాణ-చేగుంట



చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిజెపి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి శనివారం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో, రెడ్డిపల్లి సొసైటీ పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామ విలేజ్ అధ్యక్షుడు మేకల బాలరాజ్, ఉపాధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి మేకల స్వామి, వీరితో పటు కార్యవర్గ సభ్యులను చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి తప్పదని, కచ్చితంగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. తెలంగాణ ఇచ్చింది. తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించే వాళ్ళు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, రాంపూర్ మాజీ సర్పంచ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు రాజ గౌడ్, పుర్ర ఆగం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి

క్యాలెండర్ చూసి ఓటు వెయ్యరు

6 గ్యారంటీలు అమలు చేస్తే నేను రాజీనామా సిద్ధం

బిజెపి నల్ల చట్టాలతో 700 మంది రైతుల ప్రాణాలు తీసింది

రోడ్ షోలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు.



నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం నారాయణరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ తీసుకు రాకపోతే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలలు అయినా ఆరు గ్యారెంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేదని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతున్నారని పండిపడ్డారు. సిద్ధిపేటకు వచ్చిన లిల్లీ పుట్ ముఖ్యమంత్రి హెూదాను మరిచి కేసిఆర్ పేగులు మెడలు వేసుకుంటావా కండ్లు గుడ్లు పీకి గోటిలు ఆడుతావా పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ప్రజలు నీకు త్వరలోనే బుద్ధి చెప్తారని అన్నారు. బిజెపి పది సంవత్సరాల పరిపాలనలో రైతులకు నల్ల చట్టాలు తీసుకొచ్చి 700 మంది రైతులు ప్రాణాలు తీసింది అని అన్నారు. వెంకటరామిరెడ్డి గెలిస్తే మీ హరీష్ రావు గెలిచినట్టే ఒక్క విజిల్ వేస్తే మీ ముందుంటా ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ బిజెపిని తరిమికొట్టి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ ఒగ్గు బాలకృష్ణ, వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోనయ్య గారి ఎల్లయ్య, వివిధ గ్రామ సర్పంచులు ఎంపిటిసి లు నాయకులు తదితరుల పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతు వెంకట్రామారెడ్డి ని గెలిపించండి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

నవ తెలంగాణ -దుబ్బాక



ఆలోచనపరుడు, చదువుకున్న వ్యక్తి ప్రశ్నించే గొంతుక వెంకట్రామారెడ్డిని మెదక్ ఎంపీగా గెలిపించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కోరారు.శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామారెడ్డి తో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ వచ్చాక తెలంగాణకు కష్టాలు మొదలయ్యాయని,ఐదు నెలల్లోనే అన్ని ధరలు పెరిగాయని ఎద్దేవా చేశారు. అబద్ధాలు చెప్పే బీజేపీ,కాంగ్రెస్ లను చిత్తుగా ఓడించాలన్నారు.తెలంగాణ ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసిన మాజీ సీఎం కేసీఆర్ కు అండగా నిలబడి వెంకట్రామారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నే వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,జెడ్పీటీసీ కడతాల రవీందర్ రెడ్డి,బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూంపల్లి మనోహర్ రావు,రాష్ట్ర నాయకులు , ఎర్రోళ్ల శ్రీనివాస్, రొట్టె రాజమౌళి, కోమటిరెడ్డి వెంకట నరసింహారెడ్డి,కత్తి కార్తీకగౌడ్,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పలువురు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భువనగిరిని పట్టించుకోలేదు

పార్టీల వ్యవహారం సారాపాతది సీసాకొత్తది అన్నట్టు

సీపీఐ(ఎం) అభ్యర్థి విజయం కోసం ఇంటింటా ప్రచారం

రాష్ట్ర కమిటీ సభ్యుడు అడివయ్య

నవతెలంగాణ-కొమురవెల్లి



భువనగిరి పార్లమెంటులో కాంగ్రెస్ రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీ ఒక్కసారి ఎంపిలుగా గెలిచి ఏమీ అభివృద్ధి చేశాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ప్రశ్నించారు. శనివారం సిపిఎం అభ్యర్థి విజయం కోసమ రాంసాగర్‌లో జిల్లా కమిటీ సభ్యులు తాడూరి రవీందర్, అత్తిని శారద, ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ భువనగిరిలో చెరోసారి గెలిచిన కోమటిరెడ్డి అన్నదమ్ములు భువనగిరికి ఒరగబెట్టిందేమీ లేదని, బీఆర్ఎస్‌లో గెలిచిన బూర నర్సయ్య గౌడ్ అభివృద్ధి చేయలేకనే పార్టీ మార్చి బిజెపి కండువాతో వస్తున్నాడని వీళ్లను నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. మూడు పార్టీల వ్యవహారమంతా సారా పాతదే సీసా కొత్తది అన్నట్టు ఉన్నదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో పరిచయం లేని నాయకులను పోటీకి పెట్టి నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ధరలు పెంచి ప్రజలపై పెనుబారం మోపిందన్నారు. మతం పేరుతో అన్నదమ్ముళ్ల మాదిరిగా కలిసి మెలిసి ఉన్న ప్రజలను చీల్చి ఓట్లు దండుకోవాలని చూడడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభర్థులను ఓడించాలని, ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసి ప్రజా ఉద్యమల్లో ఉన్న సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తి కొడవలి, నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు బిక్షపతి, తడూరి నరేష్, పార్టీ సభ్యులు పరమేశ్వర్, తడూరి భరత్, తడూరి రాజు, తదితరులు పాల్గొన్నారు



పెద్దమ్మ దేవాలయంలో హరీష్ రావు ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ-కొండపాక



మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో పెద్దమ్మ దేవాలయం వార్షికోత్సవ ఉత్సవాలలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నాడు బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న హరీష్ రావు ప్రత్యేకంగా పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , అనంతల ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, పెద్దింకుల శ్రీనివాస్, బాలాజీ. జైపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి

నవతెలంగాణ-తొగుట



వెంకట్రాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిలివేరీ మాల్లారెడ్డి కోరారు. శుక్రవారం రాత్రి మండలంలోని లింగంపేట గ్రామంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం మెదక్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ అబిద్ హుస్సే న్, మాజీ ఉప సర్పంచ్ మంగ యాదగిరి, పార్టీ సీనియర్ నాయకులు సంకుర్తి నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ గొడుగు ఐలయ్య, నాయకులు ఎస్. సుధాకర్, యూత్ సభ్యులు ఎస్. ప్రకాష్, జి. తరుణ్, ఎస్.రాజు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ రూ.54 వేలు

నవతెలంగాణ-చేర్యాల



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ శివారు గుర్జకుంట చౌరస్తా వద్ద చేర్యాల సీఐ శ్రీను, ఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బందితో కలసి శనివారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేశారు. కొండాపూర్ హనుమంతు తండాకు చెందిన బుక్య సురేష్ తన కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.54 వేలను తీసుకెళ్తుండగా సీజ్ చేసినట్లు సీఐ ఎల్.శ్రీను తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు లోక్ సభ ఎన్నికల సందర్భంగా వాహనాల తనిఖీ చేయడం జరుగుతుందని, రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

కుబేరులను పెంచి పోషిస్తున్న మోడీ

- సంపన్నుల అభివృద్ధి చూపి దేశం అభివృద్ధిగా ప్రచారం
- ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కుబేరులను పెంచి పోషిస్తూ పేదవర్గాలపై అపారమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆరోపించారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల కార్యాలయంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం సామాజిక న్యాయం సాధించుకుందాం కేంద్రంలో మార్పు కోరుకుందాం అనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెలంగాణ ప్రజలకు పరోక్షంగా, ప్రత్యక్షంగా కానీ ఏ ఆర్థిక ప్రయోజనం చేసే పథకాలు అందించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య వినియోగదారులపై డీజిల్, పెట్రోల్, గ్యాస్, జీఎస్టీ మొదలకు పన్నులు విధించి 70 లక్షల కోట్లు నిర్దాక్షిణ్యంగా వసూలు చేస్తుందన్నారు. దేశంలో లక్షల కోట్ల సంపద, వేలాది కోట్ల రూపాయల సంవత్సర ఆదాయం పొందుతున్న కార్పొరేట్ సంస్థలపై కేవలం 23% కార్పొరేట్ పన్ను, సాధారణ పౌరులపై 30% ఆదాయపన్ను వసూలు చేస్తుందన్నారు. కార్పొరేటీకరణ ద్వారా లక్షల కుటుంబాలు చిరు వ్యాపారం తమ వృత్తులను వ్యాపారాలను కోల్పోయి పేదరికంలోకి నెట్టి వేయబడ్డారని పేర్కొన్నారు. మోడీ పాలనలో ప్రపంచంలోనే దాదాపు 180 దేశాలలో మన దేశం మానవాభివృద్ధిలో మరింత దిగజారిపోయిందని అన్నారు. ప్రపంచ స్థాయిలో 2014లో 128వ స్థానంలో ఉండగా గత పది సంవత్సరాలలో 136వ స్థానానికి దిగజారిందని తెలియజేశారు. సంపన్నుల అభివృద్ధిని చూపి దేశం అభివృద్ధి అయిందని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక సామాజిక ఆర్థిక కార్యక్రమాలను అమలు చేయించుకోవలసిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్



నిలబెట్టిన అభ్యర్థులకు ఓటు వేసి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను యువకులను రైతులను మహిళలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, డాక్టర్ వంగల సుధాకర్, మేకల వీరన్న యాదవ్, తక్కలపల్లి రాజగోపాల్ రావు, పుల్లూరు సుధాకర్, పొన్నాల ఫ్రాన్సిస్, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, సిహెచ్ వీరసోమయ్య , అలువోజు రవీంద్రచారి పాల్గొన్నారు.

నర్సరీ, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించిన డీఎల్పిఓ



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి, బెక్కల్, దూల్మి ట్ట, గ్రామాలలోని నర్సరీ, డంపింగ్ షెడ్, గ్రామపం చాయతీ రికార్డులను హుస్నాబాద్ డిఎల్పిఓ వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలలో మొక్కల పెంపకంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. గ్రామాలలో ఇంటి నల్ల పన్నుల బకాయిలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిద్దేశ్వర్, రాజు, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రవణ్ నియమాకం

- నియమాకపత్రం అందజేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



నవతెలంగాణ-బెజ్జంకి

యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మండల పరిధి లోని చీలాపూర్ గ్రామానికి చెందిన శానగొండ శ్రవణ్ నియమాకమయ్యారు. శనివారం మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండల కేంద్రంలో నిర్వహించిన బూత్ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శ్రవణ్‌కు నియామాకపత్రం అందజేశారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, యువజన రాష్ట్రాధ్యక్షుడు శివసేన రెడ్డి, కరీంనగర్ జిల్లా యువజన అధ్యక్షులు పడాల రాహుల్, బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులకు శ్రవణ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్‌ఫాం తోటను సందర్శించిన జిల్లా అధికారి



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గుబ్బడి గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటను జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ శనివా రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. అంతకు ముందు అక్కన్నపేట మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి ఫెర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. షాపుల్లో ఉండేటువంటి రసాయనాలు, ఎరువులు, విత్తనాల మన్నిక గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీలత, రైతులు కాశ బోయిన, కొమురయ్య, ధనుంజయ్, కవిత పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కోనమైన ఎల్లయ్య (55) గత నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుని కుటుంబాన్ని ప్రమర్శించి రూ.4 వేల ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శించిన వారిలో నర్సింలు, కృష్ణ, ప్రభాకర్ తదితరులున్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కోనమైన ఎల్లయ్య (55) నాలుగు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో చెక్కలి రాములు, పోచగౌడ్, సుధాకర్, కిష్టయ్య తదితరులున్నారు.

బాధితునికి మోబైల్ ఫోన్ అందజేసిన ఎస్ఐ



నవతెలంగాణ-చేర్యాల

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను బాధితుడు భూమిగారి శివకుమార్‌కు ఎస్ఐ దామోదర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రానికి చెందిన భూమిగారి శివకుమార్ తన మొబైల్ ఫోను గత నెల 27న పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు డాట్ సీఈఐఆర్ డాట్ జీఓవి డాట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశారు. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం చేర్యాల పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి శనివారం చేర్యాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ దామోదర్ అందజేశారు.

ఉరి వేసుకుని మహిళ మృతి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి కొత్త కాలనీకి చెందిన మద్దెల సుశీల (68) అనారోగ్య సమస్యల వల్ల శనివారం ఉరివేసుకొని మృతి చెందారు. మృతురాలి కుమారుడు సమ్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ తాండ్ర వివేక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

మెదక్‌లో వెంకట్రామిరెడ్డిదే విజయం

నవతెలంగాణ-మర్కుక్





బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ మెదక్ లోకసభ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. శనివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామాలలో మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రతి గడపకు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో కర పత్రాలు ప్రతి ఇంటికి పంచుతూ బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజాలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాజా మాజీ సర్పంచ్ అశోక్, రాందాస్ గౌడ్, మేకల కనకయ్య,సంతోష్ రెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ స్వామి, బాల్ నర్సయ్య, రాములు గౌడ్, కనకయ్య, భాస్కర్, గాలయ్య, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని విజయం ఖాయమని ఆయన తమ్ముడైన రాజశేఖర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు దుర్గా రెడ్డి, వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం అల్వాల, ధర్మారంలో వెంకటరామిరెడ్డి కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పని ప్రదేశం దగ్గరికి వెళ్లి కూలీలను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నియోజకవర్గ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమవుతుందన్నారు. వెంకటరామారెడ్డిని పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకవుతాడన్నారు. మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, లింగం, బాలరాజు, మల్లేశం, బైరయ్య, కిష్టయ్య పాల్గొన్నారు

అంగన్వాడి ప్రతి విద్యార్థికి తొలిమెట్టు

- చిన్నారుల నాట్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి
- విద్యార్థి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేత
- ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు అధికారి చంద్రకళ

నవతెలంగాణ-దౌల్తాబాద్



సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలపూర్ ప్రీ స్కూల్ రైతు వేదికలో ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా అంగన్వాడి ప్రీస్కూల్ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో చిన్నారులు నాట్యాలు చేయడంతో ప్రజలు ఆనందంతో చప్పట్ల అభినందించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి పాఠశాల పరిధిలో ప్రతి సంవత్సరం చివరన అంగన్వాడి పిల్లల ఆట, పాట కథలు, అభ్యాసన శారీరక, మానసిక పెరుగుదల అంచనా, నైపుణ్యతలను వెలికి తీయడానికి ప్రీస్కూల్ అన్యువల్ డే నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థిని విద్యార్థులు వారి జీవన రాధిక అంగన్వాడితోనే ప్రారంభమవుతుందన్నారు. తల్లి మాతృమూర్తి కావడంతో పాటు పుట్టిన ప్రతి బిడ్డ అంగన్వాడి పాఠశాల నుంచి జీవన విధానం నేర్చుకుని మానవాళికి జీవనాధారం కావడంలో అంగన్వాడి పాఠశాలలు విద్యార్థి దశకు తొలిమెట్టని చెప్పుకోవచ్చున్నారు. ఈ ఏడాది నుండే అన్ని పాఠశాలలో మాదిరిగానే అంగన్వాడి పాఠశాలలో వీడ్కోలు దినోత్సవం జరుపుకోవడం మాకెంతో సంతోషకరమన్నారు. గతంలో మేము చేసే సేవలు నాలుగు గోడలకే పరిమితమయ్యేవి కానీ ఇలాంటి కార్యక్రమాలు చేయడం మూలంగా తమ పాత్ర ఎంతో అమూల్యమైందని ఆమె అంగన్వాడి ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పిల్లలకు అభివృద్ధి పరిశీలన కార్డులు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్వైజర్లు అనురాధ, విజయలక్ష్మి, గిరిజ, రాజేశ్వరి, రేణుక, స్వరూప, ప్రాజెక్టు అంగన్వాడి ఉపాధ్యాయురాలు, ఆశాలు, లబ్ధిదారులు పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు. జరిగింది.

ప్రపంచ శాంతి కోసం ప్రార్థన చేయండి

- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

నవతెలంగాణ-సిద్దిపేట



జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళుతున్న ముస్లింలు ప్రపంచ దేశాల్లో శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుసేన్ కోరారు. హజ్ యాత్రకు వెళుతున్న జిల్లా వాసులకు రెండవ తర్బియత్ శిక్షణ కార్యక్రమం శనివారం పూర్తయ్యింది. అలాగే వారికి ప్రభుత్వం తరపున వాక్సినేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు అత్యంత పవిత్రమైనది హజ్‌యాత్ర అని అన్నారు. మీరందరు అదృష్టవంతులని హజ్ యాత్రకు వెళుతున్నారని మన దేశం కోసం, ప్రపంచ దేశాలలో శాంతి నెలకొని విధంగా ప్రార్థనలు చేయాలని సూచించారు. దాదాపు 150 దేశాల నుంచి ముస్లింలు హజ్ యాత్రకు సౌదీ అరేబియా వస్తున్నారని, మీరందరు సంయమనం పాటించాలన్నారు. హజ్ చేయడానికి కావాల్సిన వాటిని జాగ్రత్తగా పెట్టుకోవాలని, సౌదీలో అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తారని, కానీ లక్షల్లో హాజీలు ఉంటారు కాబట్టి మీ జాగ్రత్తలు తప్పక అవసరమన్నారు. హజ్‌యాత్ర పరిపూర్ణం చేసి ఆనందంగా తిరిగి రావాలని ఆకాక్షించారు. హాజ్ యాత్రికులకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్, కరీం జుబేర్ హుసేన్, గౌస్ మోహినోద్దిన్, ఫరీద్, ఉబేద్, ఆరిఫ్ ,సాజిద్, మన్సూర్, అక్బర్ నవాబ్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం, అన్నప్రాసన

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని లక్ష్మాపూర్ గ్రామంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ ప్రశాంత ఆధ్వర్యంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, 6 సంవత్సరాలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ ప్రశాంత మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బీట్రూట్, రక్తహీనత సహినంగా ఉన్నవారు తీసుకుంటే అభివృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు తెలపడం జరిగింది. పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, పౌష్టికాహారాన్ని ఎక్కువగా తీసుకుని బలంగా ఉండాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యకరమైన సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు నీల, సుజాత, ఆశా వర్కర్ భాగ్య, పిల్లల తల్లిదండ్రులు, గర్భిణీలు, అంగన్వాడీ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

పేదల నేస్తం కాంగ్రెస్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్

నవతెలంగాణ-మర్కుక్



పేదల నేస్తం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మెదక్ లోకసభ అభ్యర్థి నీలం మధును గెలిపిస్తే నియోజవర్గం మరింత అభివృద్ధి పథంలో నడుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ అన్నారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారంతో పాటు ఉపాధి హామీ కూలీలను కలిసి ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కేంద్రంలో బిజెపి పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి స్వప్రయోజనాల కోసమే బిఆర్ఎస్ మంత్రులు ఎమ్మెల్యేలు పనిచేశారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలన్నారు. కార్యకర్తలు ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,నాయకులు నాగరాజు, లక్ష్మణ్, కొండల్ రెడ్డి, మహేష్, స్వామి, తదితరులున్నారు.

విద్యార్థినులు ఉన్నత స్థాయిలో ఉండాలి

నవతెలంగాణ-గజ్వేల్



విద్యార్థినులకు జీవితంలో మంచి స్థాయిలో ఉండాలంటే క్రమశిక్షణ, ఓర్పు, సంయమనం, మంచి ఆలోచన విధానం ఉండాలని, మనిషిని మనిషిగా గుర్తించాలని, ధర్మంతో మెలగాలని ఆచార్య వెల్దండి నిత్యానంద రావు (ఓయూ) వివరించారు. గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల 15వ వార్షికోత్సవం శనివారం స్థానిక లక్ష్మణ్ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ లక్ష్యం అనేది ఏర్పర్చుకున్నప్పుడే మనిషి తప్పు చేయడనే విషయాన్ని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమా శశి విద్యార్థినిలు కళాశాలలో ఉత్తీర్ణత శాతం 84% సాధించారని కళాశాల అధ్యాపకుల కృషి అమోఘంగా ఉందని అభివర్ణించారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవం ఇచ్చి తోటి స్నేహితులతో సంబంధాలు కలిగి ఉండాలని కళాశాల ఉత్తీర్ణత పెంచి గౌరవాన్ని కాపాడాలని కోరారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ కే పద్మావతి మాట్లాడుతూ సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోకుండా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలన్నారు. ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని వివరించారు. డాక్టర్ శైలజ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ చదువుకే పరిమితం కాకుండా సమాజంలో ఉన్న సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. పరమేశ్వర చారి, మధుసూదన్, లక్ష్మణ్‌లు టాపర్స్‌గా నిలిచిన కళాశాల విద్యార్థినిలకు గోల్డ్ మెడల్స్‌తో గౌరవించారు.

వడ్డె యాదయ్య మరణం బాధాకరం

నవతెలంగాణ-తొగుట



వడ దెబ్బకు గురై వడ్డె యాదయ్య మృతి చెందడం బాధాకరమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మండలంలోని వెంక ట్రావుపేట గ్రామానికి చెందిన వడ్డె యాదయ్య శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి శనివారం మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం అందించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు రూ.4 వేలు ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు డబ్బికారి పెంటొజి, పిట్ల వెంకటయ్య, నాయకులు సుతారి రాములు, బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలయ్య, ఈదుగళ్ల పర్శరాములు, కంకనాల స్వామి, ఎంగలి సత్తయ్య, పులిగారి లక్ష్మన్, ఎంగలి రాములు, ఎంగలి యాదయ్య, బొగ్గుల పెంటయ్య, సుతారి రాంబాబు, రామ చంద్రం, వడ్డె రాములు తదితరులు ఉన్నారు.

ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

- యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్

నవతెలంగాణ-మద్దూరు



భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్ కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్ఎస్ యు ఐ నుంచి తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తే జనగామ నియోజకవర్గ అభివృద్ధికి పాటు పడతాడని ఆయన తెలిపారు. జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఆదేశాలతో పార్టీ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్,బిజెపి, పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకు రాలేదా అని. అధికారం పోగానే బస్సు యాత్ర పేరుతో రైతుల దగ్గరికి పోయి ముసలి కన్నీరు కారుస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ త్వరలో భూస్థాపితం అవడం ఖాయమన్నారు.

డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్‌కు పితృయోగం

నవతెలంగాణ-మిరుదొడ్డి



దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ తండ్రి లింగుపల్లి మాజీ వార్డు సభ్యుడు పెద్ద లింగన్న గారి రాజయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడి రాజయ్య మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తదితరులు శంకర్‌ను పరామర్శించారు.

ఉచిత మెగా వడదెబ్బ నివారణ మందు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



అలయన్స్ సిద్దిపేట జిల్లా గవర్నర్ చకిలము బాలచంద్రం ఆధ్వర్యంలో స్నేహ క్లబ్, ఝాన్సీ క్లబ్ సభ్యులు వడదెబ్బ నివారణ మందును స్థానిక గాంధీ చౌరస్తా, వెంకటేశ్వర స్వామి దేవస్థానం, పాత బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులకు, బస్సులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూమియోపతికి సంబంధించిన వడదెబ్బ నివారణ చుక్కల మందు వేసినట్లు తెలిపారు. సుమారు రెండువేల మందికి చుక్కల మందు వేసినట్ల తెలిపారు. విపరీతమైన ఎండకు ప్రజలు తట్టుకో లేని పరిస్థితిలో తమ వంతు సహకారంగా వడదెబ్బ నివారణ చుక్కల మందుల పంపిణీ చేశామన్నారు. శుభోదయ స్కూల్, భారత్ నగర్‌లోని రమేష్ విగ్రహం వద్ద మజ్జిగ వితరణ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహ అధ్యక్షులు సూర్యం, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ ఆత్మ రాములు, సౌత్ మల్టిపుల్ పిఆర్ఓ , ఫాస్ట్ గవర్నర్ సోమ వనజ, వైస్ గవర్నర్లు సోమశివకుమార్, మద్ది మల్లేశం, కార్యదర్శి మచ్చేందర్ పాల్గొన్నారు.

చెట్టు కాలిపోతే రూ 10 వేల జరిమానా



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణంలో మెకానిక్ షాప్ వద్ద చెట్టుకు మంట పెట్టడంతో చెట్టు కాలిపోయింది. దీంతో మున్సిపల్ శాఖ అధికారులు శనివారం బైక్ మెకానిక్‌కు రూ 10, వేల జరిమానా విధించినట్లు కమిషనర్ గోల్కొండ నరసయ్య తెలిపారు. చెట్లను పెంచాలని అవి ఎంతోమందికి నీడనిస్తాయని ఆయన తెలిపారు. ఏ ఒక్కరూ చెట్లను మొక్కలను తొలగించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్లను తొలగించవద్దని అవసరమైతే మున్సిపల్ కార్యాలయం దృష్టికి తీసుకురావాలన్నారు. ఇష్టారాజ్యంగా చెట్లను తొలగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సిద్దిపేట బాలసాహిత్యంలో పెట్టనికోట



నవ తెలంగాణ - సిద్దిపేట

బాలల కోసం రచనలు చేయడం అదృష్టమని, బాలసాహిత్య రచనలు అమోఘమని, సిద్దిపేట సాహిత్యంలో బాలసాహిత్యం ఎనలేని కీర్తి గడించిందని జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతా చంద్రయ్య అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సాహిత్య పురస్కారానికి ఎంపికైన ఎన్నవెళ్ళి రాజమౌళిని శనివారం ఉదయం మంకమ్మతోటలోని న్యూవిజేత స్కూల్‌లో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల వికాసానికి బాలసాహిత్యం ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఎన్నవెళ్ళి రాజమౌళి బాలసాహిత్య కృషిని కవులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యూవిజేత స్కూల్ ప్రిన్సిపాల్ సిహెచ్ రవి, పేరణి రమేష్ లాల్, కవులు ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, యాడవరం చంద్రకాంత్, ఎడ్ల లక్ష్మీ, డాక్టర్ సుధాకర్, చీకోటి రాములు, కోణం పర్శరాములు, పెందోట వెంకటేశ్వర్లు, డబ్బికార్ సురేందర్, గంగాపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేకి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



నవతెలంగాణ-చేర్యాల

కార్మిక వ్యతిరేకి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి మత రాజకీయాలను ఓడించాలని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ఆకునూరు గ్రామంలో శనివారం భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట మావో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కమ్యూనిస్టుల పోరాటం అవసరమన్నారు. కష్టజీవులు, కార్మికులు, రైతుల పక్షాన వారి సమస్యల పట్ల అవగాహనతో పోరాడే జహంగీర్ ను గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ ప్రచారంలో చిగుళ్ల నరసయ్య, స్వర్గం శ్రీకాంత్, దొండకాయల సంపత్, మాద ఐలయ్య, కడారి మల్లయ్య , కొండపోచయ్య, మల్లయ్య, సంపత్, నరేష్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్ ఇప్పిస్తానని మోసం చేసిన వ్యక్తిపై కేసు

నవతెలంగాణ -నంగునూరు

ఇద్దరు అన్నదమ్ములకు ఇర్కోడు లోని ఐఎంఎల్ డిపోలో ఉద్యోగాలు ఇప్పిస్తానని రూ 12 లక్షల 50 వేల రూపాయలు తీసుకొని మోసం చేసిన వ్యక్తిపై శనివారం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఒకరు కత్తుల రణదీప్ రెడ్డి, ప్లాస్టిక్ ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసి ఖాళీగా ఉన్నాడు, అదేవిధంగా తమ్ముడు రఘునాథ రెడ్డి బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. వీరి తండ్రి అయిన మల్లారెడ్డి ఇద్దరు కుమారుల ఉద్యోగాల కోసం బంధువులైన ఇర్కోడ్ కు చెందిన తాళం మల్లారెడ్డిని అడుగగా మా గ్రామానికి చెందిన మాట్ల దర్గయ్య అనే వ్యక్తిని పరిచయం చేశాడు. నాకు మా తమ్ముడికి ఇద్దరికీ ఐ ఎం ఎల్ డిపోలో ఉద్యోగాలు ఇప్పిస్తానని, నాకు అధికారులు అందరూ తెలుసునని, రాజకీయ పలుకుబడి ఉందని ఒకరికి రూ. ఆరు లక్షల చొప్పున ఖర్చు అవుతుందని తెలిపారు. అనంతరం ఇద్దరికీ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మా నాన్న గారి దగ్గర నుంచి రూ. 2022 అక్టోబర్ నెలలో మూడు లక్షల 50 వేలు నగదును తీసుకున్నాడు. తర్వాత నా యొక్క గూగుల్ పే, నా మిత్రుడు పరకాల రాజశేఖర్ రెడ్డి గూగుల్ పే నుంచి విడతల వారీగా మొత్తం 12 లక్షల 50 వేలను ముట్టజెప్పినాము. మాకు ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగాలలో పెట్టించలేదు. ఉద్యోగుల గురించి దర్గయ్యను గట్టిగా నిలదీయగా రేపు ఇస్తాం, తర్వాత ఇస్తాం అంటూ కాలయాపన చేస్తున్నాడు. మాకు ఐ ఎం ఎల్ డిపోలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి డబ్బులు తీసుకుని మోసం చేసిన దర్గయ్యపై చర్యలు తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

భక్తితో 30వ సారి అగ్ని గుండం దాటిన రామకోటి రామరాజు



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లోని సీతారామ ఉమా మహేశ్వరుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అగ్ని గుండాలు దాటుట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు 30వ సారి అగ్ని గుండాలు దాటుట సాహెసోపేత కార్యక్రమాన్ని పూర్తి చేసున్నానని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గజ్వేల్ తో పాటు ఇతర గ్రామాల్లో, జిల్లాలో కూడా అగ్ని గుండాలు దాటానన్నాడు. శివుని జటాజూటం నుండి ఉద్భవించిన వాడే ఈ వీరభద్రుడన్నాడు. ఎ ఆపదలు దరి చేరకుండా ఉండాలని, అగ్ని గుండాలు ఓం నమశ్శివాయ పంచక్షరీ మంత్రాన్ని జపిస్తూ దాటుతారన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

బాలుర విద్యా హబ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24-25 విద్యా సంవత్సరం ఎకనామిక్స్ బోధించుటకు అతిథి అధ్యాపకులు కావాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నేను విలేకరులతో మాట్లాడుతూ ఎకనామిక్స్ బోధించుటకు అతిథి అధ్యాపకులు కావాలన్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.సంబంధిత సబ్జెక్టులలో ఎస్సీ, ఎస్టీలైతే 50 శాతంతో, బీసీ, ఓసీ లైతే 55 శాతంతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే నెట్, సెట్ పాసైన వారికి, పిహెచ్. డి. పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఈ నెల 06 న ఉదయం 11-00 గంటలకు ఇంటర్వ్యూ, డెమో క్లాసుల ద్వారా ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. కాబట్టి అర్హతగల అభ్యర్థులు అన్ని ధృవీకరణ పత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీతో హాజరు కావాలన్నారు.

ఈవీఎం కమీషనింగ్ ప్రక్రియను పరిశీలించిన పరిశీలికులు



నవతెలంగాణ-సిద్ధిపేట కలెక్టరేట్

లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో గల ఏ-బ్లాక్ లో నిర్వహిస్తున్న ఈవిఎం కమీషనింగ్ ప్రక్రియ మరియు సిద్దిపేట నియోజకవర్గానికి సంభందించి పోన్నాల శివారులో గల ఇందూరు కళాశాలలోని డి-బ్లాక్ లో నిర్వహిస్తున్న ఈవీఎం మీషన్ల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మను చౌదరితో కలిసి 06- మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి (ఐఎఎస్) క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం కమీషనింగ్ చేసే సిబ్బంది విధులను అత్యంత పారదర్శకతతో నిర్వహించాలని తెలిపారు. ఈవీఎం మీషన్ల కమీషనింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత సీల్ చెయ్యడం, కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్, వివి ప్యాడ్ యూనిట్ లను అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో చెక్ చెసి సీల్ వెయ్యాలని సూచించారు. అలాగే ఈవీఎం ల డిస్ట్రిబ్యూషన్ చేసే ప్రక్రియ గుర్చి ఆయా నియోజకవర్గ ఎఆర్ఓ లకు కొన్ని సూచనలు చేశారు. పిఓ, ఎపిఓ లకు ఈవిఎం మీషన్లు డిస్ట్రిబ్యూషన్ రోజు వారికి ఎలక్షన్ ప్రక్రియ ఈవిఎం మిషన్ అనుసంధానం, మాక్ పోల్ ప్రక్రియ, ఎలక్షన్ లో ప్రతి ప్రక్రియ కు సంభందించిన సర్టిఫికెట్లను నింపే విధానం ఇతరత్రా పూర్తి ప్రక్రియ గుర్చి తెలపాలని సూచించారు. వీరి వెంట సిద్దిపేట, గజ్వేల్ ఎఆర్ఓలు బన్సీలాల్, సదానందంలు ఉన్నారు.

హరీశ్ రావుకి ప్రజలే బుద్దిచెపుతారు

- టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం
- ఓ బి సి సెల్ జిల్లా చైర్మన్ సూర్యవర్మ
- ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు



నవ తెలంగాణ - సిద్దిపేట

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత హరీశ్ రావు కు లేదని, హరీశ్ రావుకి ప్రజలే బుద్దిచెపుతారని టీపీసీసీ మెంబర్ దరిపల్లి చంద్రం, ఓ బి సి సెల్ జిల్లా చైర్మన్ సూర్యవర్మ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజులు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హరీశ్ రావు నువ్వు చేసిన అభివృద్ధి ఏముందని, కోమటి చేరువు పెరు మీద కోట్లు దండుకొని, దాన్ని చూపిస్తూ అభివృద్ధి అంటున్నావు అదేనా నీ అభివృద్ధి అని విమర్శించారు. మార్కెట్ యార్డును కట్టి దాన్ని కూడా అభివృద్ధి అంటున్నావు, కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీల పేరిట చెప్పుకుంటూ మార్కెట్ యార్డ్ లోని దుకాణముల కిరాయి బైట ఉన్న వాటి కంటే 2 ఇంతలు ఎక్కువ కిరాయి తీసుకుంటున్నావు ఇదేనా నీ అభివృద్ధి అని అన్నారు. గతంలో ఉన్న బస్టాండు భవనాన్ని కులగొట్టి మళ్ళీ యధావిధిగా కట్టి దీని మీద నీ కమిషన్ ఎంత తీసుకున్నావని, రోడ్ల మీద పనికి రాని చెట్లు పెట్టి వాటి వల్ల జనాలు అనారోగ్యం పాలవుతున్నారని, హై కోర్ట్ తీసివేయలని తీర్పు ఇచ్చిన కూడా దానిని పెడచెవిన పెట్టి కమిషన్ ల కోసం కక్కుతి పడిన నువ్వు దీనిని అభివృద్ధి అంటావా అని ప్రశ్నించారు. 2014 లో అధికారంలో కి వచినపుడు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా అన్న మీ మామా 10 సంవత్సరాల పాలనలో ఒక లక్ష రూపాయల రుణమాఫీ రైతులకు చేయని దద్దమ్మలు మీరు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శిస్తారా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేసామని, ఆగస్టు 15 వరకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి తీరుతామనీ, నీ రాజీనామా సిద్ధంగా ఉంచుకో అని సూచించారు. నోరు జాగ్రత్తగా ఉంచుకొని మాట్లాడలని, కమిషన్ లను కప్పిపుచుకోవడానికి అభివృద్ధి అని చెపుతున్నావని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ మెజార్టీకి మించి ఓట్లు రావాలి

- అప్పుడే గజ్వేల్ కి మరిన్ని నిధులు
- మల్లన్న సాగర్ బెన్ఫిట్స్ మంజూరుకు నా బాధ్యత
- మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాష్ రెడ్డి
- సీఎం వద్ద నా బాధ్యత పెంచండి : నర్సారెడ్డి



నవతెలంగాణ గజ్వేల్

గత అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు వచ్చిన మెజార్టీ పైన 25 వేల ఓట్లు రావాలని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు రావాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా రోడ్ షోను నిర్వహించారు. అనంతరం స్థానిక పిఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి చేశారని మూడు సార్లు గెలిపించినట్లు ఇప్పుడు కాంగ్రెస్ ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ కు 1,11 ఓట్లు రాగా 45 వేల మెజార్టీ వచ్చినది ఆ మెజార్టీని దాటితే గజ్వేల్ నియోజకవర్గం మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని ఆయన హామీ ఇచ్చారు. గజ్వేల్ మరింత అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన అన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని ఆయన చెప్పారు. అదేవిధంగా ఇతర పార్టీలో మానసికంగా దెబ్బతిన్న ముఖ్యమైన నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి రావడం ఇక్కడ కలిసి వస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టేలా తాను శ్రద్ధ తీసుకునేలా తాను చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. పేదల పెన్నిధి బీసీ నాయకులు మధు గెలిస్తే గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టేలా చూస్తామన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసితులకు రావాల్సిన బెనిఫిట్స్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి పార్లమెంట్ ఎన్నికల తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఇక్కడికి గెలిపిస్తే దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకసారి ఇందిరాగాంధీ పార్లమెంటుకు ఎన్నికగాక మిగతా 45 సంవత్సరాలుగా ఒకే కుటుంబానికి చెందిన నాయకులు ఇక్కడ పార్లమెంటు అభ్యర్థిగా గెలుపొందినట్లు ఆయన గుర్తు చేశారు. ఈసారి మళ్లీ కాంగ్రెస్ కైవాసం చేసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ స్థానం నుండి ఎమ్మెల్యేగా అంక్షారెడ్డిని గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. తన కూతురు లాంటిదని ఎమ్మెల్యే చేసి మంత్రి చేస్తా అన్నారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మధుకు భారీ మెజార్టీ తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డి ద్వారా తన స్థాయిని పెంచాలని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో 35 వేల ఓట్లు వచ్చినట్లు ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు లక్ష పైగా గజ్వేల్ నియోజకవర్గం లో కాంగ్రెస్కు రావాలని అప్పుడే నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. దీని కోసమే సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ రెడ్డిని తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. అభివృద్ధి ప్రధానంగా ముందు సాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థి మధు విజయం సాధిస్తే గజ్వేల్ నియోజకవర్గానికి ఎక్కువ నిధులు వస్తాయి అన్నారు. ఈ కార్యకర్తల సమావేశంలో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, బూమ్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ ఖాన్, మహిళా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, పార్టీ నాయకులు మొనగారి రాజు, నక్క రేగొండ, నక్క రాములు, అ్గర్, సమీర్, మతి, సలీం, మోహన్, మాజీ ఎంపీటీసీ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీలకు ఓట్లు వేసి ప్రజలు మోసపోవద్దు

సొసైటీ చెర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి.



నవతెలంగాణ-తొగుట

కులాల పేరుతో మతాల పేరుతో రాజకీయాలు చేసే నాయకులకు ప్రజలు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సొసైటీ చెర్మన్ కన్నయ్య గారి హరి కృష్ణ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వరద రాజు పల్లి గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రాం రెడ్డికి మద్దతుగా ఆ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాం డ్ చేశారు. హామీల అమలు తర్వాతే ప్రజలను ఓట్లు అడగాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీగా గెలిచిన నెల రోజులలో తన సొంతంగా రూ. 100 కోట్ల నిధులతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి, యువకులకు శిక్షణ తరగ తులు నిర్వహిస్తారని తెలిపారు. కులాల, మతాల పేరుతో రాజకీయాలు చేసే నాయకులను ప్రజలు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సూచిం చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభు త్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి దేశ సంపదనంతా వారికే దోచిపెడుతుందని విమర్శిం చారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలు గడుస్తున్నా రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నిల బెట్టుకోలేదని ఎద్దేవాచేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రద్దు చేసి అభివృద్ధి ని అడ్డుకున్నారని మండిపడ్డారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వడ్లకు రూ. 500 బోనస్ రైతులకు వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రచా రంలో భాగంగా ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలం తా బిఆర్ఎస్ పార్టీకే ఓటేస్తామని హామీ ఇస్తు న్నట్లు తెలిపారు. మే 13 వ తేదీన జరిగే ఎన్నికల లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాల ని కోరారు. అంతకుముందు గ్రామంలోని హను మాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఛత్రి శ్రీనివాస్, మాజీ సర్పం చ్ కోతి కనకయ్య, బూత్ కన్వినర్ ఎర్వ జనార్దన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పులి భైరయ్య, దేవయ్య, తిరుపతి రెడ్డి, మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నియంతృత్వ బీజేపీ ,కాంగ్రెస్ పార్టీలని నిలువరిద్దాం

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

నియంత బిజెపి కాంగ్రెస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాం రెడ్డికి మద్దతుగా గజ్వేల్ మండలంలోని జాలిగామగ్రామంలో జడ్పీటిసి పంగ మల్లేశం గులాబీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి మరోసారి మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పోకడల పోతున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణా గౌడ్, మండల సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, దయాకర్ రెడ్డి, పండారి రవీందర్ రావు, చంద్రమోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, బారసా నాయకులు రమేష్ గౌడ్ , అశోక్ రావు, కె నర్సింలు, మాజీ సర్పంచ్లు శివయ్య, బాపిరెడ్డి, బురాన్ మరియు భైరం శివకుమార్, మధుసూదన్ రెడ్డి, బాస్కర్, కొలిచెల్మే కుమార్, పంగ మొహన్ బాబు గ్రామ బారసా నాయకులు మల్లేష్, రామకృష్ణ, నార్సింలు, అనిల్, లక్ష్మారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు..

ఉపాధి హామీ కూలీలకు అంబలి, మజ్జిగ పంపిణీ



నవతెలంగాణ-తొగుట

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉపాధి హామీ కూలీలకు అంబలి, మజ్జిగ పంపిణీ పంపిణీ చేశారు. శనివారం మండలంలోని ఎల్లా రెడ్డిపేట గ్రామంలో మెదక్ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి కి మద్దతు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం భాగంగా ఉపాధి హామీ కూలీలకు అంబలి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నందరం వెంక టేష్ గౌడ్, ఎంపీటీసీ వేల్పుల స్వామి, కో ఆప్షన్ నెంబర్ ఎండి కలిముద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నరేందర్, బూత్ అధ్యక్షుడు కనకరాజు, గ్రామ ఉపాధ్యక్షులు బుర్ర ఎల్లా గౌడ్, సోషల్ మీడి యా అధ్యక్షుడు బాల్ రాజ్, బిఆర్ఎస్ పార్టీ సీని యర్ నాయకులు నారాయణ, రాజారామ్, భీమి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పుల్ల మహేష్, గౌస్, అన్వర్, మదర్ హుస్సేన్ అక్బర్ షారు రాములు పార్టీ కార్యకర్తలు రఘు, మధు, శ్రావణ్, విజయ్, గిరి, పుల్ల కార్తీక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డి గెలిపించాలి



నవతెలంగాణ -నంగునూరు

మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని నంగునూరు మండల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల పార్టీ పిలుపునిచ్చారు. శనివారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే ఆ హామీలను అడుగటానికి అవకాశం ఉంటుందని చెప్పారు.ఉపాధి హామీ పథక కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసినట్లు తెలిసింది.ఈ ఈ కార్యక్రమాల్లో 100 ఓట్ల ఇన్చార్జిలు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ మండల నాయకులు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలి

నవతెలంగాణ-బెజ్జంకి

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన ప్రజలు ఎంపీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ప్రజా ప్రభుత్వానికి అండగా నిలువాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కోరారు.శనివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు ఓటేసి గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు.నాయకులు చిలువేరు శ్రీనవాస్ రెడ్డి,ఏగోల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అసత్యాలు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొగుట

సోషల్ మీడియాలో అసత్యాలు, అబద్దాలతో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి శనివారం ఒక ప్రకటన లో కోరా రు. నోరు తెరిస్తే దేశం కోసం ధర్మం కోసం అని మాట్లాడే బిజెపి నాయకులు ఇలాంటి ఫేక్ దుష్ప్ర చారం చేయడం భావ్యం కాదన్నారు. ప్రధాని మోదీ వచ్చిన తర్వాత అధికార దాహంతో ప్రతిపక్షం లేకుండా చేయాలనే కుట్రలు చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో మీకు వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చురకలు అంటించారు. దొంగ వాయిస్ తో అబద్దాలు ప్రచారం చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గట్ల మల్యాల లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరికలు

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేశ్,గ్రామ శాఖ అధ్యక్షులు ద్యాగల రాజు, తాజా, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, మాజీ సర్పంచ్ రవీంద్ర చారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. రాగుల మైసయ్య జక్కుల బీరయ్య, బంగారం శ్రీనివాస్, మంత్రి రాయమల్లు, దొంతి చంద్రయ్య, మోడీకే రాజయ్య, తుజలాపురం కనకయ్య పార్టీలో చేరగా కాంగ్రెస్ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కుసుంబ రాజేశం, మాటూరు మల్లేశం, మంగళారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘణపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మేకల భాస్కర్

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం ఘణపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేకల భాస్కర్ ను నియమిస్తూ శనివారం టీపీసీసీ సంయుక్త కార్యదర్శి దేవుల పల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్ లు నియామక పత్రాన్ని భాస్కర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన మోసాలకు ప్రజలు విసిగిచెంది శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని పేర్కొన్నారు.అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా రాదన్నారు. పార్టీలో పదవి ఉన్నా లేకున్నా క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి,బాగు శ్రీకాంత్,జంగిటి శ్రీనివాస్, అనరాజు నాగరాజు,చేర్యాల బాలయ్య ,శ్రీకాంత్,బండారి రాజు,నాగరాజు ,తిరుపతి, ఆరెపల్లి సురేష్, శ్రీనివాస్ రెడ్డి, గోనెపల్లి రాజు, కృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

నవ తెలంగాణ - కొండపాక

ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కొండపాక మండలం వైస్ ఎంపీపీ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ అమరేందర్ , ఎన్ ఆర్ జి ఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా సద్గుణ రవీందర్ అన్నారు. శనివారం రోజున కుకునూరు పల్లి మండల పరిధిలోని రాయవరం, బొప్పాయిపల్లి, రాముని పల్లి గ్రామాల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపోతే గోసపడతాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కరెంటు కోతలు జనాలకు వాతలు అన్నట్లుగా ఉందన్నారు. ఈ ప్రభుత్వ తీరు కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను తొలగిస్తూ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా మారిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మరోసారి మోసపోతా మన్నారు. కేసీఆర్ నిలబెట్టిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి గారికి అమూల్యమైనటువంటి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి ఎంపీటీసీ దూరమైన భూములు గౌడ్, మండల్ కోఆప్షన్ నెంబర్ అజిముద్దీన్, మాజీ సర్పంచ్ పోల శ్రీనివాస్, కన్యమైన సంపత్, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లం ఐలయ్య , శ్రీశైలం గంపల రాజు సుదర్శన్ ముదిరాజ్. బాలు.స్వామి ప్రదీప్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు

8 వ వార్డ్ లో జోరుగా బి ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

నవ తెలంగాణ- గజ్వేల్

మెదక్ పార్లమెంటు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటం రెడ్డి కి మద్దతుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో శనివారం 8 వార్డ్ లో వైస్ చైర్మన్ జకీయుద్దిన్ తోలి కలిసి ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న గజ్వేల్ ప్రేజ్ఞపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగిందని, ఏ ఇంటికి వెళ్లిన కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని కెసిఆర్ ప్రభుత్వంలోనే అందరికి సరైన న్యాయం జరిగిందని,మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ,మాటలకే పరిమితం అయిన బీజేపీ పార్టీకి ప్రజల ఆదరణ కరువైందని,రాబోయే ఎన్నికల్లో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, కో ఆప్షన్ సభ్యులు శారీఫా ఉమర్, ఇస్మాయిల్, నాయకులు ముస్తఫా, ప్రశాంత్ గౌడ్, సదుల్లా,మంగలి కృష్ణ, శ్రీరామ్ బాలు,కొలిచేల్మా నరేష్ , టౌఫీర్ , మొహసిన్, ఖమ్మరు, అల్వాల మహేష్,సిద్దుల స్వామి, ఖాజా, పాల్గొన్నారు

బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

నవతెలంగాణ- గజ్వేల్

మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి మద్దతుగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్ పరిధిలోని 11వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శనివారం వార్డులో ప్రచారాన్ని నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రజలకు గుర్తున్నాయని ఆయన అన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డి గెలిపించాలని పిలుపునిచ్చారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి గత ప్రభుత్వంలోనే జరిగిందని ఆయన అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో అభివృద్ధి జరగదని ఆయన చెప్పారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధికి వెంకటరామిరెడ్డి కలెక్టర్గా ఉండి ఎంతో కృషి చేశారని ఆయన కృషి చేశారు. మహిళల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు. ప్రజలు కేసీఆర్ వైపే ఉన్నారని ఆయన చెప్పారు.

మృతుని కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండలం జేపీ తాండా గ్రామానికి చెందిన గుగులోతు దశరథ నాయక్ (68) అనారోగ్యంతో మరణించాడు.పేద కుటుంబ పరిస్థితి గురించి గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ ఫోన్ లో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు వివరించారు.ఆయన ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..